


## NATIONAL POLLUTION CONTROL DAY - 02.12.2022.

To spread awareness about the problem caused by increasing pollution and raising awareness about the ways we keep exploiting Mother Nature among people, the NCC & NSS Units of KBN College observed National Pollution Control Day.

The programme was inaugurated by Plantation with the Principal of KBN College, Essay Writing, Debate and Painting Competitions were conducted for All Degree Students and Flash Mob act was performed by NCC Cadets to create awareness about the pollution control measures, among the students.

Rewards and certificates were distributed to the winners after the competition of the programme by the Principal.



# Competitions







**Flash Mob:**




**Rewards**




**YouTube Link:**

[https://www.youtube.com/watch?v=9fnkHQA8U5k](https://www.youtube.com/watch?v=9fnkHQA8U5k)

# NEWSPAPER CLIPPINGS

epaper.eenadu.net

## చైతన్యంతోనే కాలుష్య నివారణ

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించి స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ వి. నారాయణరావు మాట్లాడుతూ కాలుష్యం తగ్గించేందుకు విద్యార్థులు సమాజాన్ని చైతన్యవంతం చేసే దిశగా నడుం బిగించాలని సూచించారు. కాలుష్యానికి సంబంధించి పలు అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. మొక్కలు నాటారు. వైస్ ప్రిన్సిపల్స్ ఎం. వెంకటేశ్వరరావు, పీఎల్. రమేష్, ఎన్‌సీసీ అధికారి విజయభాస్కర్, ఎన్ఎస్ఎస్ అధికారులు వీఎస్. రావు, పవన్‌కుమార్, ఎన్. సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



విజేతకు బహుమతి అందిస్తున్న రాజేష్, చిత్రంలో ప్రిన్సిపల్ నారాయణ

Date : 03/12/2022 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI NTR ) PageNo : 03

## కాలుష్య నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**వన్‌టౌన్, డిసెంబర్ 2 (ప్రభ న్యూస్):** పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించి స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగా ల ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణా దినోత్స వం సందర్భంగా విద్యార్థులకు అవగాహనా కార్యక్ర మం, పలు పోటీల నిర్వహణ, మొక్కలు నాటడం, ఫ్లాష్‌మాబ్ తదితర కార్యక్ర మాలను శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ మాట్లాడుతూ కాలుష్యం కార ణంగా ప్రపంచ వ్యాపితంగా దారుణమైన పరిస్థితులను ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. అనేక ప్రకృతి విపత్తలు సైతం కాలుష్యం కారణంగా తలెత్తు తున్నాయని వివరించారు. విద్యార్థులు వీటిపై సమాజాన్ని జాగృతం చేయాల న్నారు. కాలుష్యానికి ఎవరూ కారణం కాకుండా బాధ్యతతో ముందుకు సాగే విధంగా అందరూ కృషి చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారా యణరావు మాట్లాడుతూ పారిశ్రామిక రంగాల నుంచి వస్తున్న కాలుష్య కారకాలతో వాయు, జల, కాలుష్యాలు అధికమవు తున్నాయని చెప్పారు. దేశ రాజధానిలో కాలుష్యం కారణంగా కనీసం ప్రజలు స్వచ్ఛమైన గాలిని సైతం పీల్చుకోలేని దయనీయ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. విద్యార్థులు దీనిపై సమాజాన్ని చైతన్యవంతం చేయాల న్నారు. కాలుష్యం కారణంగా ప్రజలు తినే ఆహారం కూడా కలుషిత మవు తుందన్నారు. ఇటువంటి అంశా లపై విద్యార్థులు అవగాహన పెంచుకోవా లన్నారు.

వాతావరణం సమతుల్యత దెబ్బతినటం వలన ఇటీవల అనుకోని భారీ వర్షాలకు కారణమన్నారు. ఈ సందర్భ ంగా విద్యార్థులు కాలుష్యానికి దూరంగా ఉంటామని పలు అంశాలపై ప్రతిజ్ఞలు చేశారు. పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతు లను అందించా రు. ఫ్లాష్‌మాబ్ అందరి నీ ఆకట్టుకుంది. అనంతరం అతిథుల చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ కార్య క్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ వి శేషగిరిరావు నిర్వహించగా, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటే శ్వరరావు, పీఎల్ రమేష్, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ కేపీటీ విజయభాస్కర్, ఎన్ఎన్ఎస్ పీవోలు డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు

Date: 03/12/2022, Edition: Krishna, Page: 13
Source : https://epaper.prabhanews.com/

ABN ఆంధ్రజ్యోతి

# కాలుష్య నివారణ అందరి బాధ్యత



మొక్క నాటి నీరు పోస్తున్న కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు

వన్‌టౌన్, డిసెంబరు 2: పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించి స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం, పలు పోటీల నిర్వహణ, మొక్కలు నాటడం, ఫ్లాష్‌మాబ్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ వి. నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు జల, వాయు కాలుష్యాలపై సమాజాన్ని చైతన్యవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాలుష్యానికి దూరంగా ఉంటామని పలు అంశాలపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు. ముఖ్య అతిథులు మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్. ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పిఎల్ రమేష్, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ కేవీటీ విజయభాస్కర్, ఎన్ఎస్ఎస్ పివోలు డి.పవన్‌కుమార్, ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.

Date: 03/12/2022, Edition: NTR VIJAYAWADA(NTR VIJAYAWADA DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకు నాయకుడు చల్లా సుధాకర్ పాల్గొన్నారు.

# కాలుష్య నివారణకు కృషి చేయాలి



మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ రాజేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కాలుష్య కారకాల నుంచి సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు విద్యార్థులు కృషి చేయాలని కేబీఎన్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో జాతీయ కాలుష్య నియంత్రణా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీల నిర్వహణ, మొక్కలు నాటడం, ఫ్లాష్‌మాబ్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ మాట్లాడుతూ కాలుష్యం కారణంగా ప్రపంచ వ్యాపితంగా దారుణమైన పరిస్థితులను ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. అనేక ప్రకృతి విపత్తులు సైతం కాలుష్యం కారణంగా తలెత్తుతున్నాయని వివరించారు. విద్యార్థులు వీటిపై సమాజాన్ని జాగృతం చేయాలన్నారు. కాలుష్యానికి ఎవరూ కారణం కాకుండా బాధ్యతతో ముందుకు సాగే విధంగా అందరూ కృషి చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ పారిశ్రామిక రంగాల నుంచి వస్తున్న కాలుష్య కారకాలతో వాయు, జల, కాలుష్యాలు అధికమవుతున్నాయని చెప్పారు. దేశ రాజధానిలో కాలుష్యం కారణంగా కనీసం ప్రజలు స్వచ్ఛమైన గాలిని సైతం పీల్చుకోలేని దయనీయ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. విద్యార్థులు దీనిపై సమాజాన్ని చైతన్యవంతం చేయాలన్నారు. కాలుష్యం కారణంగా ప్రజలు తినే ఆహారం కూడా కలుషితమవుతుందన్నారు. ఇటువంటి అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాలుష్యానికి దూరంగా ఉంటామని పలు అంశాలపై ప్రతిజ్ఞ చేశారు. పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. ఫ్లాష్‌మాబ్ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం అతిథుల చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ వీఎస్‌రావు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ కేవీటీ విజయభాస్కర్, ఎన్ఎస్ఎస్ పీఓలు డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు పాల్గొన్నారు.

Date: 03/12/2022, Edition: Vijayawada(Vijayawada West), Page: 3
Source : https://epaper.sakshi.com/